ఘనంగా దేవతామూర్తుల విగ్రహప్రతిష్ఠాపన

విగ్రహప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

హత్నూర, ఏప్రిల్ 26 : మండల పరిధిలోని మాధుర గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత, పోచమ్మతల్లి అలయాల్లో దేవతామూర్తుల విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మూడురోజులపాటు ఆలయాల్లో ప్రత్యేకపూజలు చేసి శుక్రవారం దేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం ఆలయాలవద్ద బోనాలు తీశారు. కార్యక్రమంలో నవీన్‌గౌడ్, మన్నెలింగం, లింగన్నగారిశ్రీనివాస్, కొలన్ రవి, కృష్ణమూర్తి, వెంకటేశంగుప్తా, మధు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బీజేపీ రోడ్ షో

మర్రిగ్రామంలో మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

కోహీర్, ఏప్రిల్ 26 : నిమ్జ్‌ను ఏర్పాటు చేసి జహీరాబాద్ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పిస్తామని బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటి ల్ అన్నారు. శుక్రవారం కొత్తూర్, కవేలి, కోహీర్, బిలాల్‌పూర్, మనియార్ పల్లి, పీచెర్యాగడి, గురుజువాడ, మర్రి, హుగ్గెల్లి, తదితర గ్రామాల్లో రోడ్ షో నిర్వ హించారు. ఎం పీ బీబీ పాటిల్ పీచెర్యాగడి గ్రామంలో చేపట్టిన రోడ్ షోలో ఝరా సంగం ఎంపీటీసీ రజనిప్రియతో పాటు ఆమె అనుచరులు బీజేపీలో చేరారు. కార్య క్రమంలో మండల అధ్యక్షుడు వైద్యనాథ్, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, ఆలే భాస్కర్‌రాజ్, మాజీ ఎంపీటీసీలు రాజు స్వామి, జగన్నాథ్‌రెడ్డి, నాయకులు నాగ రాజు, సుభాశ్‌రెడ్డి, రామరాజు, రాములు, మాణిక్‌ప్రభు, కిష్టయ్య, గోవర్ధన్‌రెడ్డి, ప్రభా కర్‌రావు, తదితరులు పాల్గొ న్నారు.

ఆలయ రాజగోపురానికి శిఖరం ఏర్పాటు

రాయికోడ్, ఏప్రిల్ 26 : మండల కేంద్ర మైన రాయికోడ్‌లో ఉన్న శ్రీవీరభద్రేశ్వరస్వా మి, భద్రకాళి అమ్మవారి అలయంలో శుక్ర వారం రాజగోపురానికి శిఖరాలను ఏర్పా టు చేశారు. మఠం మల్లయ్యస్వామి (హైదరా బాద్) సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే శిఖలను అందజేశారు. పూజారులు గౌతంస్వామి, వీరేశంస్వామి, మల్లికార్జున్ స్వామి, రుద్రయ్యస్వామి, శివ కుమార్‌స్వా మి ఆలయ సిబ్బంది కృష్ణ ఉన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ

సదాశివపేట, ఏప్రిల్ 26 : కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు న్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీ ణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జా తీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మేడే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సిద్దాపూర్ లోని ఈద్గా మైదానంలో క్రికెట్ టోర్నీ నిర్వ హించారు. కార్మికులు పరిశ్రమల్లో ఎనిమిది గంటలు పనిచేసి క్రికెట్ టోర్నీలో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మేడే నిర్వహణ కమిటీ సభ్యులు రాజయ్య, అనిల్, శ్రీనివాస్, మల్లేశం, నాయుడు, నాగ రాజ్, అశోక్, ఎంఆర్ఎఫ్, పెబ్స్ పెన్నార్ పరి శ్రమ కార్మికులు పాల్గొన్నారు.

రెండో రోజు సజావుగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 26 : జిల్లాలో ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షలు శుక్రవారం రెండో రోజు సజావుగా జరిగాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ఆంగ్లం పరీ క్షకు మొత్తం 3762 మంది అభ్యాసకులకు 3416 మంది హాజరయ్యారు. 346 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారు. దీంతో 91 శాతం హాజరు నమోదైంది. అదేవిధంగా పదో తరగతికి సంబంధించిన ఆంగ్లం పరీక్షకు మొత్తం 2220 మంది అభ్యాసకులకు 1981 మంది అభ్యాసకులు హాజరయ్యారు. 239 మంది గైర్హాజరయ్యారు. 89 శాతం హాజరు నమోదైంది. తిరిగి మధ్యా హ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ సోషి యాలజీ పరీక్షకు ఒక్కరికీ ఆ ఒక్క అభ్యాస కుడు హాజరయ్యారు. పదో తరగతికి సంబం ధించిన ఐసీహెచ్ పరీక్షకు మొత్తం 62 మంది అభ్యాసకులకు 44 మంది హాజరయ్యారు. 18 మంది అభ్యాసకులు గైర్హాజరయ్యారు. దీంతో 71 శాతం హాజరు నమోదైంది. జిల్లా స్థాయి పరిశీలకురాలు వెంకట నర్సమ్మ బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి కాపీయింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురు అభ్యాసకులను డిబార్ చేశారు. ఆ పరీక్షా కేంద్రం చీఫ్ సూప రింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారి, ఇద్దరు ఇన్విజిలేటర్లను విధుల నుంచి తొలి గించారు. డీఈవో వెంకటేశ్వర్లు పటాన్‌చెరు లోని మూడు పరీక్షా కేంద్రాలను సందర్శిం చారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు ఎస్ఎ స్సీ 11 పరీక్షా కేంద్రాలు, ఇంటర్ 5 పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

నీటి సమస్య తలెత్తకుండా జాగ్రతలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి

గుమ్మడిదల, ఏప్రిల్ 26 : గ్రామాల్లో తాగునీటి సమస్యలను తలెత్తకుండా జాగ్రతలు వహించాలని గ్రామప్రత్యేకా ధికారులకు ఎంపీపీ సూచించారు. శుక్ర వారం మండల కేంద్రమైన గుమ్మడిదల లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావే శాన్ని ఎంపీపీ సద్దిప్రవీణా విజయభాస్క ర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసం దర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేకా ధికారుల పాలనలో గ్రామాల్లో మౌలికవ సతులు, తాగునీటి సమస్యలను తలెత్త కుండా జాగ్రతలు తీసుకోవాలని సూ చించారు. ఎం పీడీవో ఉమాదేవి, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేశ్‌గౌడ్, అధికా రులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

జహీరాబాద్ శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

శ్రీ సంతోష్ కుమార్ ఎలింగి తండ్రి శివ శరణప్ప (రుణగ్రహీత), శ్రీమతి ఎలింగి మహదేవి (సహ-రుణగ్రహీత) మరియు శ్రీ అంగేరి అంజి రెడ్డి తండ్రి గాల్ రెడ్డి (హామీదారు) నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన జహీరాబాద్ శాఖ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి **రూ. 15,62,684.92/- + వడ్డీ+ ఇతర చార్జీలను** రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జహీరాబాద్ శాఖ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **29-05-2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర: **రూ. 42,46,600/-** మరియు బయానా డిపాజిట్: **రూ. 4,24,660/-. దరఖాస్తుదారు: శ్రీ సంతోష్ కుమార్ ఎలింగి తండ్రి శివ శరణప్ప,** చిరునామా 1: ప్లాట్ నం. 29, రెడ్ హిల్స్ కాలనీ, జహీరాబాద్- 502220, సంగారెడ్డి జిల్లా. చిరునామా 2: ఇ.నం. 1-19, బసంత్‌పూర్ గ్రామం, న్యాల్‌కల్ మండలం, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ-502249. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి ఎలింగి మహదేవి,** చిరునామా 1: ప్లాట్ నం. 29, రెడ్ హిల్స్ కాలనీ, జహీరాబాద్- 502220, సంగారెడ్డి జిల్లా. చిరునామా 2: ఇ.నం. 1-19, బసంత్‌పూర్ గ్రామం, న్యాల్‌కల్ మండలం, జిల్లా సంగారెడ్డి, తెలంగాణ-502249. **హామీదారు: శ్రీ అంగేరి అంజి రెడ్డి తండ్రి గాల్ రెడ్డి,** ఇ.నం 1-6-141/16, చెన్నారెడ్డి నగర్, జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా-502220.

సరిసమాన తనఖాపెట్టిన ఆస్తి: రిజిస్ట్రేషన్ జిల్లా ఎట్ సంగారెడ్డి, సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా ఎట్ జహీరాబాద్, సంగారెడ్డి జిల్లా, రెవెన్యూ మండలం ఎట్ జహీరాబాద్ పరిధిలోని, ఆలీపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ, **''రెడ్ హిల్స్ కాలనీ''** వద్దగల 150.00 చ.గజాలకు సమానమైన విస్తీర్ణపు ప్లాట్, L.P. No. 101/2008, సర్వే నం.లు 67/A1, 67/A2 & 67/A3లో ప్లాట్ నం. 29లోని నివాసిత భూమి & భవనం.

సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్లాట్ నం.30, దక్షిణం: ఖాళీ ప్లాట్ నం.28, తూర్పు: 30'-0'' అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఖాళీ ప్లాట్ నం. 20.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేదీ: 23-04-2024 అధీకృత అధికారి

ప్రదేశ్: జహీరాబాద్

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 30/15 రోజుల అమ్మకం ప్రకటన

పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.

ఆధార్ సెంటర్ లేక అవస్థలు

- జిన్నారం, గుమ్మడిదల మండలాల ప్రజల తీవ్ర ఇబ్బందులు
- బొల్లారం మున్సిపాలిటీలో ఉన్న ఆధార్ సెంటరే అందరికీ దిక్కు

జిన్నారం, ఏప్రిల్ 26 : ఆధార్ కేంద్రం లేక జిన్నారం, గుమ్మడిదల మండలాల ప్రజలతో పాటు బొల్లారం మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ వ్యవస్థ వచ్చినప్పుడు జిన్నారంలో రెండు, గుమ్మడి దల మండలంలోని బొంతపల్లిలో ఒకటి, అన్నారంలో ఒకటి, బొల్లారం మున్సిపాలి టీలో మూడు కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఆధార్ సెంటర్ ఏర్పాటైన కొన్ని రోజుల వరకు ప్రతి రోజు ఆధార్ సెంటర్‌లో విపరీతమైన రద్దీ ఉండేది. అవసరాలు తీరే కొద్ది ఆధార్ కేంద్రాల వద్ద జనం మోస్తారు స్థాయికి వచ్చారు. చిన్న చిన్న కరెక్షన్లు, కొత్త వాటికి దర ఖాస్తులు, కొత్త కార్డులు, ఫింగర్ ప్రింట్ అప్ డేట్ తదితర వాటి కోసం ఈ మండలాల ప్రజలే కాకుండా చుట్టు పక్కల మండలాల ప్రజలు కూడా వచ్చే వారు. కాగా, ఆధార్ సెంటర్‌ల నిర్వహణ నిబంధనలను అధికా రులు కఠినతరం చేయడం, మరోవైపు ఆధార్ సెంటర్లలో ఆపరేటర్లు తెలిసి, తెలియక చేసే తప్పులకు జరిమానాలు అధికంగా విధిస్తుండ డంతో ఫైన్ల భారం భరించలేక క్రమంగా ఆధార్ సెంటర్లు మూతపడుతూ వచ్చాయి. దాదాపు ఏడాది నుంచి జిన్నారం, గుమ్మడి దల మండలాలు, బొల్లారం మున్సిపాలిటీలో జనాలకు ఆధార్ అవస్థలు మొదలయ్యాయి. దీంతో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని బాచుపల్లి, మల్లంపేట్‌తో పాటు పటాన్‌చెరు, నర్సాపూర్ తదితర ప్రాంతాల్లోని ఆధార్ కేంద్రాలకు అవసరాల కోసం ప్రజలు వెళ్తు న్నారు. బొల్లారం, గడ్డపోతారం, ఖాజీపల్లి, బొంతపల్లి, గుమ్మడిదల, అన్నారం ప్రాంతా ల్లో దినసరి కూలీలు, కార్మికులు అధికం. కార్మి కులు, కూలీల కుటుంబాల్లో ఏ ఒక్కరికీ ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సి వచ్చినా ఆ రోజు డ్యూటీ డుమ్మా కొట్టాల్సిందే. అయినా అదే రోజు పని అవుతుందన్న నమ్మకం లేదు.

ఆధార్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

మండల కేంద్రం జిన్నారంలో రెండు, గు మ్మడిదల మండలంలోని బొంతపల్లి, అన్నా రంలో ఒక్కొక్కటి, బొల్లారంలో రెండు ఆధార్ కేంద్రాలను తిరిగి ఏర్పాటు చేయాలని అధికా రులను, ప్రజాప్రతినిధులను మున్సిపాలిటీ, రెండు మండలాల ప్రజలు కోరుతూనే ఉన్నా రు. జనాభాకు అనుగుణంగా మరో ఒక్కటి, రెండు కేంద్రాలను అధనంగా ఏర్పాటు చేసి నా బాగుంటుందని విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త

ఆధార్ కార్డు, సవరణల కోసం వేచి చూస్తు న్నారు. బొల్లారంలాంటి పెద్ద పారిశ్రామికవా డలో ఉన్న ఆధార్ కేంద్రం మాత్రమే జిన్నా రం, గుమ్మడిదల మండలాల ప్రజలకు ప్రస్తుతం దిక్కైంది. అత్యవసరం ఉన్న వాళ్లు మాత్రమే ఇక్కడి వెళ్తున్నారు. మిగతా వాళ్లు అందుబాటులో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. ఒకవేళ బొల్లా రంలోని ఆధార్ కేంద్రానికి వెళ్లిన అప్పటికే అక్కడ లైన్లో చాలా మంది వేచి ఉండడంతో సాయంత్రం వరకు వేచి ఉండాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు ఆధార్ సెంటర్‌లను మళ్లీ అవసరమైన చోట ప్రారంభించేందుకు అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు.

పిల్లల ఫింగర్ ప్రింట్ అప్‌డేట్ కోసం బొల్లారం వెళ్లా..

జిన్నారంలో ఆధార్ కేంద్రం లేకపో వడంతో మా ముగ్గురు పిల్లల ఫింగర్ ప్రింట్ అప్‌డేట్ కోసం బొల్లారం వెళ్లా. అక్కడ చాలా మంది వేచి ఉండడంతో ఇద్దరు పిల్లల ఫింగర్ ప్రింట్‌ను మాత్రమే అప్‌డేట్ చేయించా. ఒకరిది కాలేదు. అప్పటికే సాయంత్రమ య్యింది. దీంతో ఇంటికి తిరిగొచ్చా. జిన్నా రంలోనే రెండు ఆధార్ కేం ద్రాలు ఉంటే దూరం వెళ్లాల్సిన బాధ తప్పేది. అధికా రులు మళ్లీ వాటిని ఓపెన్ చేయిస్తే నాలాంటి వారికి ఇబ్బందులు తప్పు తాయి. ఈ విషయంలో అధికారు లు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకో వాలి.

- బుషిగారి కృష్ణ, ఊట్ల గ్రామం, జిన్నారం మండలం

జహీరాబాద్ బరిలో 26 మంది అభ్యర్థులు

- 14 మంది పార్టీ అభ్యర్థులు, 18 నామినేషన్ల తిరస్కరణ
- రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రి య ముగియడంతో శుక్రవారం ఆయా నామి నేషన్లను జహీరాబాద్ రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతి పరిశీలించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకుడు గోపాల్ జి.తివారీ, ఐఏఎస్, ట్రైనీ కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆయా పార్టీల, స్వతంత్ర అభ్యర్థుల సమ క్షంలో నామినేషన్ల పరిశీలన జరిగింది. ఈ సం దర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ జహీరాబాద్ బరిలో 26 మంది అభ్యర్థులు

ఎన్నికల సాధారణ పరిశీలకులతో కలిసి నామినేషన్ పత్రాలను స్క్రుటినీ చేస్తున్న రిటర్నింగ్ అధికారి వల్లూరు క్రాంతి

నిలిచారన్నారు. నామినేషన్ల పరిశీలనలో మొత్తం 14 మంది అభ్యర్థులు, 18 నామినే షన్లు తిరస్కరించినట్లు తెలిపారు. జిల్లాలో ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జహీరా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి మొత్తం 40 మంది అభ్యర్థులు 68 నామినే షన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. ఆయా నామినేషన్లను పరిశీలించగా వివిధ కారణా లతో 14 మంది అభ్యర్థులు,18 నామినేషన్లు తిరస్కరించినట్లు పేర్కొన్నారు.

తడ్కల్ మండల ప్రస్తావనను మరిచిన కాంగ్రెస్

కంగ్టి మండలంలో ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి, ఏప్రిల్ 26 : బీఆర్ఎస్ ప్రభుత్వం తడ్కల్ మండల ఏర్పాటుపై జీవో విడుదల చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దాని ప్రస్తావనను మరిచిందని నారాయణ ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కంగ్టి మండలం జమ్గి (కె), జమ్గి(బీ), గాంధీనగర్, తడ్కల్ తదితర గ్రామాల్లో ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తడ్కల్ మండల ఏర్పాటుకు సంబంధించిన జీవోను సైతం విడుదల చేసిందని, అంతలోనే ఎన్ని కలు రావడంతో తడ్కల్ మండల ఏర్పాటుపై ఎన్నికల కోడ్ వచ్చిందన్నారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మండల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను మరిచిందన్నారు. కాంగ్రెస్ హయంలో కరెంట్ కోతలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయన్నారు. ధాన్యం కొను గోలు మాత్రం అంతంతమాత్రంగానే ఉంద ని ఆరోపించారు. రైతుబంధు మండలాధ్య క్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ జిల్లా నాయ కుడు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు గంగారం నాయకులు శంకర్, సంతోశ్, దత్తు, రాజుపాటిల్, అంబాదాస్, కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

పాస్టర్లతో సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

చర్చి పాస్టర్లతో ఎమ్మెల్యే సమావేశం

పటాన్‌చెరు, ఏప్రిల్ 26 : చర్చిపాస్టర్లతో బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలో నియోజకవర్గ స్థాయి చర్చిపాస్టర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మే 4న పటాన్‌చెరులో నియోజకవర్గ స్థాయి చర్చి పాస్టర్ల సమావేశం నిర్వహిస్తున్నామ న్నారు. పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, నగేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

అమీన్ పూర్, ఏప్రిల్ 26 : మండలం పరి ధిలోని కృష్ణారెడ్డిపేటలో శుభం హాల్ అండ్ విందు హోటల్‌ను శుక్రవారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభిం చారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మ న్ నందారం నరసింహా గౌడ్, నాయకులు రమేశ్ గౌడ్ కిష్టారెడ్డిపేట మాజీ సర్పంచ్ కృష్ణ, నిర్వాహకులు ఉన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద నగదు పట్టివేత

న్యాల్‌కల్, ఏప్రిల్ 63 : మండలంలోని హుస్సేల్లి గ్రామ శివారులోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద శుక్ర వారం రూ. 1.98 లక్షల నగదును పోలీసులు పట్టు కున్నారు. హ ద్నూర్ ఎస్సై రామనాయుడు కథనం ప్రకారం.. బీదర్-జహీరాబాద్ ప్రధాన రహదారిపై ఉన్న అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహ నాల తనిఖీ చేపట్టారు. అందులో భాగంగా కర్ణాటక లోని బీదర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న వాహ నంలో రూ. 1.98 లక్షల నగదును స్వాధీనం చేసు కున్నారు. సంబంధించిన సరైన పత్రాలు లేకపోవ డంతో చెక్‌పోస్టు పోలీసులు నగదును సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

వాహన తనిఖీలు

కోహీర్, ఏప్రిల్ 26 : జహీరాబాద్ డివిజన్ పరి ధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పోలీసులు నిర్వ హించిన వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో నగ దును స్వాధీనం చేసుకొన్నారు. జహీరాబాద్ పట్ట ణంలో రూ.4.50 లక్షలు, హుసెల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద రూ.1.98 లక్షలు, కోహీర్ రైల్వే గేటు వద్ద రూ.2.10 లక్షలు, మాడిగి చెక్ పోస్ట్ వద్ద రూ.70 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. డివిజన్ పరి ధిలో రూ.9.28లక్షలను సీజ్ చేశారు. తనిఖీల్లో పోలీ సులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలో నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన నగదు

ఘనంగా సిద్ధేశ్వర రథోత్సవం

కంగ్టి, ఏప్రిల్ 26 : మండలకేంద్రమైన కంగ్టిలో మూడురోజుల కింద ప్రారంభమైన సిద్ధేశ్వరాలయ జాతరలో భాగంగా మూడో రోజు శుక్రవారం ఘనంగా సిద్ధేశ్వర రథో త్సవం కన్నుల పండువగా జరిగింది. తెల్లవా రుజామున నుంచి ప్రారంభమైన ఉత్సవాలు సాయంత్రం రథోత్సవంతో ముగిసింది. తెల్ల వారుజామున గ్రామంలోని సిద్ధేశ్వరాలయం నుంచి రథం వద్ద ఏర్పాటు చేసిన అగ్ని గుండం వరకు ఉత్సవమూర్తితో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో భాగంగా నృ త్యాలు, శివసత్తులను భక్తులు ప్రదర్శించారు. హరోం..హరా.. అంటూ దైవనామస్మరణతో కంగ్టి పట్టణం మార్మోగింది. అనంతరం

వేలాదిగా తరలి వచ్చిన భక్తులు

భక్తులు అగ్నిగుండం గుండా నడిచి తమ మొక్కులను తీర్చుకున్నారు. శనివారం సిద్ధే శ్వరాలయం వద్ద కుస్తీపోటీలు ఉంటాయని ఆల య కమిటీ చైర్మన్ దారం వెంకటేశం గుప్తా తెలిపారు. ఆది, సోమవారం ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం శిఖరాన్ని రథం నుంచి దించను న్నట్లు తెలిపారు. దీంతో సిద్ధేశ్వరాలయం జాతర ఉత్సవాలు ముగుస్తాయని ఆయన పేర్కొన్నారు.

జాతరలో భాగంగా ఉత్సవమూర్తితో అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

విద్యార్థికి బదులు మరొకరు పరీక్షకు హాజరు

రామచంద్రాపురం, ఏప్రిల్ 26 : ఓపెన్ ఇంటర్ పరీక్షలో విద్యార్థికి బదులు మరొక్కరు పరీక్ష రాస్తుండడంతో విద్యాశాఖ అధికారులు గుర్తించి పట్టుకొని పోలీసులకు సమాచారం అందించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై శశికాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..భెల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. శుక్రవారం ఇంగ్లిష్ పరీక్షకు అమర్నేని ఓంకార్ పరీక్ష రాయాల్సి ఉండగా, అతడి స్థానంలో మరొక్కరు పరీక్ష రాస్తున్నాడు. ఈ క్రమంలోనే ఓపెన్ ఇంటర్ జిల్లా అబ్జర్వర్ వెంకటనర్సమ్మ విద్యార్థి హాల్‌టికెట్‌ని పరిశీలించడంతో దాంట్లో మరొక్కరి ఫొటో ఉండడంతో పరీక్ష రాస్తున్న వ్యక్తిని పట్టుకున్నా రు. అనంతరం పోలీసులకు సమాచారం అందించేలోపు పరీక్ష రాస్తున్న వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యారు. సూపరింటెం డెంట్ శంకర్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో మున్సిపల్ చైర్మన్ పూజలు

విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, ఏప్రిల్ 26 : ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ షిరిడీ సాయి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయ విగ్రహప్రతిష్ఠా పన లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కౌన్సిలర్ బాలమణి బాలరాజు, కృ ష్ణ, కో -ఆప్షన్ సభ్యులు రాములు, సీనియర్ నాయకులు శ్రీరాములు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మజ్జిగ వితరణ కేంద్ర